**ఆఫ్ఘనిస్తాన్ పై పాకిస్తాన్ ఇటీవలి దాడులకు సంబంధించి మీడియా ప్రశ్నలకు అధికారిక ప్రతినిధి ప్రతిస్పందన**

మార్చి 14, 2026

ఆఫ్ఘనిస్తాన్ పై పాకిస్థాన్ చేసిన ఇటీవలి దాడుల గురించిన మీడియా ప్రశ్నలకు అధికార ప్రతినిధి శ్రీ రణ్‌ధీర్ జైస్వాల్ ఇలా స్పందించారు:

ఆఫ్ఘనిస్తాన్ భూభాగంలో పాకిస్తాన్ జరిపిన వైమానిక దాడులను భారతదేశం ఖండిస్తుంది. ఈ దాడుల ఫలితంగా పలువురు పౌరులు మరణించడంతో పాటు పౌర మౌలిక సదుపాయాలు ధ్వంసమయ్యాయి. ఇది సార్వభౌమ ఆఫ్ఘనిస్తాన్ అనే భావనకు వ్యతిరేకంగా ఉన్న పాకిస్తానీ పాలకవర్గం చేసిన మరో దురాక్రమణ చర్య. ఆఫ్ఘనిస్తాన్ సార్వభౌమత్వాన్ని, ప్రాదేశిక సమగ్రతను పూర్తిగా గౌరవించాలని భారతదేశం పునరుద్ఘాటిస్తుంది.

న్యూఢిల్లీ

మార్చి 14, 2026